


పక్కింటి పాపాయి ఏడుపుతో మెలకువ వచ్చింది రమకు! పసిపాపలకీ, పక్షి కూనలకీ తెల్లారిందని ముందే తెలుస్తుంది కాబోలు! వేకువనే లేచి లేత గొంతుకలతో సుప్రభాతాన్ని ఆలపిస్తారు! బద్ధకంగా లేచి, జుట్టు సర్దుకుని, ఇంటిముందు ముగ్గు వేయటానికి సిద్ధమయింది రమ. "తీరైన సంపద ఎవరింటనుందు? దినదినము ముగ్గున్న లోగిళ్ళ నుందు!" అని పాడుకుంటూ కళ్ళాపు చల్లి, ముగ్గు వేసింది. మొహం కడుక్కునే సరికి పాల పాకెట్స్ ప్రత్యక్షమయ్యాయి! గబగబ డికాక్షన్ తీసి, పాలు కాచి కాఫీ కలుపుకుని తాగి పిల్లలకు మేలుకొలుపు గీతాలు పాడింది—

"లేవండమ్మా! హోంవర్కు చేయాలేమో చూసుకోండమ్మా! మళ్లీ రిక్షా వచ్చేస్తుందమ్మా!" అంటూ. అప్పటికే పిల్లల తండ్రి రఘు లేచి కాఫీ తాగి, పేపర్ చూస్తున్నాడు. పిల్లలు లేచేలోపలే తన సామ్రాజ్యంలోకి ప్రవేశించింది రమ టిఫిన్ ప్రయత్నాలు ప్రారంభించడానికి.

"అమ్మా! గురువారం తల్లీ! ప్రతిరోజు రాం తల్లీ! ఈ ఒక్కరోజు వేసి పుణ్యం కట్టుకో తల్లీ!" ముష్టిదాని అరుపులు వినిపించాయి. గబగబ లేచి చిల్లరపోసుకున్న డబ్బాలోంచి పది పైసలు తీసి ఆ ముష్టిదానికి వేసింది రమ. ప్రొద్దునే దాని అరుపులు వింటూంటే ఇంక కాలు చేయి ఆడదు రమకి. అంత హృదయ విదారకంగా అరుస్తుంది అది. తీరిక అయినా కాకపోయినా దక్షిణ వేయవల్సిందే. తప్పదు. లేకపోతే, దేశంలో వున్న దరిద్రమంతా తన ఇంటిముందే ఉన్నట్టు ఫీల్ అవుతుంది రమ ఆ అరుపులు విని—

పిల్లలకు జడవేసి, స్నానాలకు పంపేలోపల "అమ్మా! దిక్కుమాలిన రోగంతో ఛస్తున్నానమ్మా! ఏనాటి పాపమో ఈనాడు అనుభవిస్తున్నాను! పది పైసలిస్తివా, టీ నీళ్ళు తాగి బయట పడతాను తల్లీ!" అరుస్తున్నాడు కుష్టువాడు. "ఇలాంటి వారికోసం దేశం ఏదో చేస్తున్నానంటోంది! ఏం చేస్తోందో? ఏమో! ప్రతి వీధిలోనూ ప్రత్యక్షమవుతూనే ఉన్నారు" అనుకుంటూ పది పైసలు వేసింది రమ! వినోదంగా చూస్తున్నాడు రఘు!

"వచ్చేపోయే అతిథులతో నీ వాకిలి కలకలలాడాలి"- అన్నాడు సినీ కవి.
"నా అతిథులు అంతా వీళ్లే! వస్తూపోతూ నన్ను అనుక్షణం ఎలర్ట్ చేస్తూ వుంటారు"— విసుక్కుంది రమ.

పిల్లలు స్నానాలు చేసి వచ్చాక వాళ్లకి డ్రస్సు తీసి ఇస్తుంటే తమ అప్పజెప్పాల్సిన సైన్సు పాఠం గట్టిగా వల్లె వేస్తోంది చిన్నది— "హ్యూమన్ బాడీ ఈజ్ కంపేర్డ్ విత్ మెషిన్" అంటూ— "నిజం పలుకుతున్నావు తల్లీ!"— అనుకుంది రమ.

ఇంతలో "తల్లీ తిరుపతి వెడుతున్నామమ్మా! ఏడిళ్ల దండుకుని కొండకు వస్తామని మొక్కుకున్నాం తల్లీ! దయుంచి జోలె నింపు తల్లీ!"— అంటూ శ్రీ వేంకటేశ్వరస్వామి పఠం పళ్లెంలో పెట్టుకుని ప్రత్యక్షమైందో ఇల్లాలు!

కాదనలేకపోయింది రమ. దేవుడంటే భక్తి కన్నా భయం ఎక్కువ. కాదంటే ఏ నిమిషంలో ఏం చేస్తాడనో రెట్టింపు వడ్డీ వసూలు చేస్తాడు ఆ వడ్డీకాసులవాడు. ఆ ఇల్లాలును పంపి చిన్నదానికి టిఫిన్ పెడుతుంటే అది అంది— "అమ్మా! ఈరోజు మా పెద్ద సిస్టరు పుట్టిన రోజు. అందరినీ 'టూ రుపీస్' తీసుకురమ్మన్నారు"— నిర్ఘాంతపోయింది రమ.

"నువ్వు స్వాతంత్ర్యాన్ని చూశావా?" ఆవారా లాంటి కుర్రాడు ఓ బాటసారిని అడిగాడు. "లేదు" అన్నాడు బాటసారి.

"ఐతే చూడు!" ఆ కుర్రాడు లాగి అతని చెంప మీద కొట్టి ముందుకెళ్ళిపోయాడు.

"స్వాతంత్ర్య మంటే ఏమిటో నీకు తెలుసా?" అదే

## ఖబడ్దార్!

కుర్రాడు మరో బాటసారినడిగితే అరసు హరికథ మొదలుపెట్టాడు.

"నీవు ఒట్టి మూర్ఖుడివి!" అంటూ ఆవారా కుర్రాడు అతని పర్సు దొంగిలించి పారిపోయాడు.

"ఏమండీ! స్వాతంత్ర్యాన్ని మీరు అర్థం చేసుకున్నారా?" మూడో బాటసారి నడిగితే "లేద"న్నాడు.

"నేను చెబుతాను అర్థం చేసుకోండి!" అంటూ ఆ కుర్రవాడు అతని వెనకాలే నడుస్తున్న శ్రీమతిని బలాత్కరించబోయాడు.

"పోలీస్, పోలీస్" అని అరవగానే ఆ కుర్రవాడు పరుగెత్తాడు.

"స్వాతంత్ర్యమంటే నీకైనా తెలుసా?" ఒక రౌడీని అడిగాడా కుర్రాడు.

"నన్ను చూస్తే నీకర్థం కాలేదా?"

"ఎంత పొగ్రరా నీకు!?" అంటూ ఆ కుర్రాడు రౌడీని నడి బజార్లో పొడిచేసి పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

"పోనీ మీరైనా చెబుతారా? స్వాతంత్ర్యమంటే ఏమిటో?" అని ఓ పార్టీ నాయకుడి నడిగాడు.

అడిగీ అడగకముందే ఆ కుర్రాడి చెంప ఛెళ్లుమంది.
"దొంగనా కొడుకా! మీ వల్లనే అంత కష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యం అల్లరిపాలైంది. తాతకే దగ్గులు నేర్పుదామనుకుంటున్నావా? ఖబడ్దార్! మళ్ళీ ఎవరినన్నా అడిగావంటే నీ తాట ఒలిచేస్తాను భడవా!" బలమైన చెంప దెబ్బతో ఆ కుర్రాడికి కళ్ళు తిరిగాయి. భూమి తిరిగింది. చతికిలపడి పార్టీ నాయకుడి పాదాలను వాటేసుకున్నాడు.

నేత వాడిని లేవనెత్తి కౌగలించుకున్నాడు.

— చింతల అనసూయాదేవి

ఈ బహుమతి పొందిన రచనలలో మీకు నచ్చిన కాలమ్ దాటని కథ వివరాలు దిగువ ఇచ్చిన కూపన్‌లో నింపి, పోస్ట్ కార్డుపై అంటించి మా కార్యాలయానికి పంపండి.

\- ఎడిటర్

ఈ సంచికలో నాకు నచ్చిన కథ: ______________________

రచయిత/ రచయిత్రి: ______________________

పేజీ నంబరు: ______________________